మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


గౌతమ్ అదానీకి అమెరికా సమన్లు



మూడు వారాల్లో సమాధానమివ్వాలన్న స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ › 10


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఆదివారం SUNDAY 24.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 169 ‖ వెల (Price) రూ.6.50

నవమి

ఆదివారం, సూర్యోదయం: 6-26, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 10-20 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 10-16 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 5-38 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-08 నుంచి సాయంత్రం 4-53 వరకు. అమృతకాలం: పగలు 3-07 నుంచి సాయంత్రం 4-54 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




శనివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మిఠాయి తినిపించుకుంటున్న మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్

# మహాయుతిదే 'మహా'పీఠం

233 స్థానాలతో మరోసారి అధికారం

మహా వికాస్ అఘాడీకి ఘోర పరాభవం

హాఫ్ సెంచరీ దాటని ప్రతిపక్ష కూటమి

కాంగ్రెస్‌ను చిత్తు చేసిన 'మహా' ఓటర్లు

101 స్థానాల్లో పోటీ.. గెలిచినవి 16

దేశంలో ప్రాంతీయ పార్టీల శకమే

ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం: కేటీఆర్

### హేమంత్‌కే జార్ఖండ్ జై

56 స్థానాల్లో జేఎంఎం కూటమి జయభేరి

అండగా ఆదివాసీలు.. కలిసివచ్చిన సానుభూతి

24 స్థానాలకే కమలం కూటమి పరిమితం

ఎగ్జిట్ పోల్స్ తలకిందులు

రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీల వైపే ఓటర్లు నిలబడ్డారు. మహారాష్ట్రలో మహాయుతికి, జార్ఖండ్‌లో జేఎంఎం కూటమికి మరోసారి అధికారాన్ని కట్టబెట్టారు. మహారాష్ట్రలో 233 స్థానాలు గెలిపించి మహాయుతికి మరోసారి అధికారాన్ని అందించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి భారీ విజయాన్ని కట్టబెట్టారు. లోక్‌సభ ఫలితాలను రిపీట్ చేస్తూ అధికారం దక్కించుకోవాలనుకున్న కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ఆశలు ఆడియాశలయ్యాయి. మూడు పార్టీలు కలిసినా 49 స్థానాలకే పరిమితమై హస్తం కూటమి చతికిలపడింది. మరోవైపు జార్ఖండ్ జనం హేమంత్ సొరేన్‌కు జైకొట్టారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జేఎంఎం కూటమిని 56 స్థానాల్లో గెలిపించి అధికారంలో కూర్చోబెట్టారు. జార్ఖండ్‌ను తన ఖాతాలో వేసుకోవాలనుకున్న కమలం ప్రయత్నాలు ఫలించలేదు. › 6

## మహారాష్ట్రను ముంచిన తెలంగాణ గ్యారెంటీలు

- ఇక్కడ పాలనా వైఫల్యాలపై అక్కడి ప్రజల్లో చర్చ
- సీఎం, మంత్రులు మోహరించినా ఫలితం శూన్యం
- లాభం కంటే నష్టమే ఎక్కువైందని అభిప్రాయాలు
- తెలంగాణ ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం › 7
- అయినా నమ్మని జనం.. కాంగ్రెస్‌కు తప్పని ఓటమి

### రేవంత్ ప్రచారం.. కాంగ్రెస్ ఓటమి

13 నియోజకవర్గాల్లో ప్రచారం.. ఒక్కచోటే గెలుపు

సీనియర్ నేత మాణిక్‌రావ్ ఠాక్రే సైతం ఓటమి

మాయమాటల్ని నమ్మని మరాఠా జనం › 7

# రేవంత్ పాపాలను ప్రజలు లెక్కిస్తున్నరు

నియంతృత్వం నడువదు.. ఆడిందే ఆట అంటే కుదరదు

లగచర్ల బాధితులకు బీఆర్‌ఎస్ భరోసా

త్వరలోనే తగిన గుణపాఠం చెప్తరు: కేటీఆర్

శిశుపాలిడిలా రేవంత్ తప్పులు.. నిశితంగా గమనిస్తున్న తెలంగాణ

రాజకీయ భవిష్యత్తు అనేదే లేకుండా త్వరలోనే గుణపాఠం చెప్తరు

సాయిరెడ్డి, గురువారెడ్డి లాంటి వాళ్లను బలిగొన్న అరాచకం వారిది

జైల్లోని రైతులు భయపడొద్దు.. కేసీఆర్ అండగా ఉన్నరు: కేటీఆర్

బీఆర్‌ఎస్ నేతలతో కలిసి చర్లపల్లి జైలులో పట్నంతో ములాఖత్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ): 'రేవంత్‌రెడ్డీ.. నువ్వేమైనా చక్రవర్తివా? నియంతవా? వెయ్యేండ్లు ఏమైనా బతకడానికొచ్చినవా? సొంత ఊరు.. సొంత నియోజకవర్గమైతే ఆడిందే ఆట.. పాడిందే పాట అనుకుంటే కుదరదు.. రేవంత్‌లాంటోళ్లు చాలా మంది కొట్టుకుపోయిండ్రు.. రేవంత్‌రెడ్డి కూడా కొట్టుకుపోతరు' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. శిశుపాలుడి తప్పులను లెక్కించినట్టు రేవంత్‌రెడ్డి పాపాలను ప్రజలు లెక్కిస్తున్నారని, రేవంత్‌కు రాజకీయ భవిష్యత్తు లేకుండా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి కక్ష పూరిత వైఖరి కారణంగా చేయని తప్పునకు చర్లపల్లి జైల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చర్లపల్లి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పట్నం నరేందర్‌రెడ్డితో కేటీఆర్ శనివారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, గిరిజన, బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి నరేందర్‌రెడ్డిని ఈ ప్రభుత్వం జైల్లో వేసిందని › 2వ పేజీలో





చర్లపల్లి జైల్లో ఉన్న పట్నం నరేందర్‌రెడ్డిని కలిసి బయటకు వస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు



ఐకేపీ కేంద్రంలో అమ్మిన వడ్లు బాగోలేవంటూ మిల్లరు లారీ లోడును తిప్పిపంపడంతో ఆవేదనకు గురై.. ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నిస్తున్న రైతు కీమానాయక్, భార్య పున్నమ్మ

## పెట్రోల్ పోసుకున్న రైతు దంపతులు

ధాన్యం బాగాలేదని లారీని వెనక్కి తిప్పిపంపిన మిల్లర్ › 3

భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం.. యాదాద్రి జిల్లాలో ఘటన

ధాన్యాన్ని మరో మిల్లుకు తరలించిన తహసీల్దార్



ఏడాది పాలన సంబురాల్లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో ప్రభుత్వ కళాబృందం చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకుని రుణమాఫీ మోసం, గ్యారెంటీల దగాపై నిలదీస్తున్న గ్రామ రైతులు

## 'ప్రచార'పాలనపై తిరగబడ్డ రైతులు

గెలిచి ఏడాది గడుస్తున్నా రైతు రుణమాఫీ ఎటుపాయె?

ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండానే సంబురాలా? › 3

సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో కళాబృందాన్ని అడ్డుకున్న జనం



రోటిబండతండాలో శనివారం ఫార్మా బాధిత రైతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు › 2

## యూనిఫాం ఉన్నదని రెచ్చిపోతరా?

ప్రజలను భయాందోళనకు గురిచేస్తారా?

పోలీసుల్ని నిలదీసిన ఎన్‌హెచ్‌ఆర్సీ బృందం

ఫార్మా బాధిత రైతులకు న్యాయం చేస్తాం

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ లా ముకేశ్ భరోసా

లగచర్ల, రోటిబండతండాల్లో పర్యటన

బాధిత కుటుంబాల నుంచి వివరాల సేకరణ

మేము భయం భయంగా బతుకుతున్నం

పంటలు కోతకొచ్చినా పొలాలకూ పోతలేం

ఎన్‌హెచ్‌ఆర్సీ ముందు గ్రామస్థుల గోడు

### స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!

పూర్తికాని బీసీ కమిషన్ అభిప్రాయ సేకరణ

కొనసాగుతున్న డెడికేటెడ్ కమిషన్ మీటింగులు

కులగణన సర్వేకు న్యాయపరమైన చిక్కులు


మహారాష్ట్ర ఓటమి నేపథ్యంలో వెనకడుగు › 5

గ్యారెంటీలూ కారణమే

ప్రతికూల ఫలితాలు వస్తాయేమోనని ఆందోళన

# ఫార్మా విలేజ్ కాదు.. పారిశ్రామిక కారిడార్!





తెలంగాణ రాజ పత్రము

THE TELANGANA GAZETTE

NOTIFICATIONS BY GOVERNMENT

హకీంపేట, పోలేపల్లి, లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొన్న గెజిట్ కాపీ

లగచర్ల దెబ్బకు మాట మార్చిన ముఖ్యమంత్రి రేవంత్

వామపక్ష నేతలతో ఇండస్ట్రియల్ కారిడార్ అని వెల్లడి

గెజిట్‌లో మాత్రం ఫార్మా విలేజ్‌గా పేర్కొన్న ప్రభుత్వం

పేరేదైనా ప్రజల నుంచి భూముల సేకరణ తప్పదా?

హైదరాబాద్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల తిరుగుబాటుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగొచ్చారు. వికారాబాద్ జిల్లాలో ఫార్మా విలేజీ ఏర్పాటు అంశంపై మాట మార్చారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయనున్నది ఫార్మావిలేజీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని చెప్పారు. అక్కడ కాలుష్యరహిత పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని, భూసేకరణ పరిహారం › 2వ పేజీలో

# మంత్రి కనుసన్నల్లో బిగ్ భూదందా!

రాయదుర్గంలో 99 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎసరు.. విలువ 10 వేల కోట్లు పైనే



బిగ్‌షాట్‌తో మాజీ ఎంపీ ఒప్పందం.. అడ్వాన్స్‌గా 50 కోట్లు!

భూముల కొనుగోలుకే ప్రత్యేక విమానంలో వచ్చిన బిగ్‌షాట్

ఈ డీల్‌కు మధ్యవర్తిగా రాష్ట్రానికి చెందిన ఓ కీలక మంత్రి › 3

భేటీలో పాల్గొన్న పల్నాడు ఎమ్మెల్యే, కోనసీమ మాజీ ఎమ్మెల్యే


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 80 | 107 | 187 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 129 | 213 |

Conditions Apply

Issued in the interest of consumers



